సాక్షి ప్రకాశం

గురువారం । 23 । నవంబర్ । 2023



సామాజిక శకటం.. సంక్షేమానికి మకుటం

సామాజిక సాధికార యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి.

- IIలో..



జగన్‌తోనే సామాజిక సాధికారత

సీఎం జగన్‌తోనే సామాజిక సాధికారత సాధ్యమని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. వారు విలేకరులతో మాట్లాడారు.

- IIలో..

గరిష్టం/కనిష్టం
29.9/24.4

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

పదో తరగతి ఫీజు చెల్లింపు గడువు పెంపు

ఒంగోలు సెంట్రల్: 2023–24 విద్యా సంవత్సరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు చెల్లించే పరీక్ష ఫీజు గడువును ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 30 వరకు పెంచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి వీఎస్ సుబ్బారావు తెలిపారు. అపరాధ రుసుం రూ.50తో డిసెంబర్ 4వ తేదీ వరకు, రూ.200తో డిసెంబర్ 9 వరకు, రూ.500తో డిసెంబర్ 14 వరకు చెల్లించవచ్చని చెప్పారు. సీఎఫ్ఎంఎస్ ద్వారానే ప్రధానోపాధ్యాయులు వారికి కేటాయించిన యూజర్ ఐడీ, పాస్వర్డ్‌ను ఉపయోగించి ఫీజు చెల్లించాలన్నారు. మూడు సబ్జెక్టులకు మించితే రూ.125, మూడు సబ్జెక్టులకు తక్కువ అయితే రూ.110 చెల్లించాలని, మైగ్రేషన్ సర్టిఫికెట్ అవసరమైన వారు రూ.80 చెల్లించాలని వివరించారు.

స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలి

- డీపీవో జి.వి.నారాయణరెడ్డి



శిక్షణలో మాట్లాడుతున్న డీపీవో నారాయణరెడ్డి

ఒంగోలు సిటీ: అధునాతన సాంకేతిక సహాయంతో స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలని డీపీవో జి.వి.నారాయణరెడ్డి అన్నారు. డ్వామా ఆఫీసులో విస్తరణాధికారులు, కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లతో బుధవారం స్వామిత్వ సర్వే పై శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీపీవో నారాయణరెడ్డి, ల్యాండ్ రికార్డు ఏడీ కిషోర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీపీవో నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ముందుగా గ్రామసభలు ఏర్పాటు చేసి సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామకంఠం అని నిర్ధారించిన ప్రాంతంలో నివసించే వారికి యాజమాన్య హక్కులు ఇచ్చేందుకు మళ్లీ రీసర్వే చేపట్టాలన్నారు. ఈ సర్వే చేయడం ద్వారా గ్రామకంఠంలోని గృహాలకు హక్కుల పత్రాలు వస్తాయని, తద్వారా ఆస్తులు, స్థలాలు అమ్ముకోవడం లేదా వాటిపై బ్యాంకు రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలు లేదా సందేహాలు వస్తే నివృత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఎస్.జగదీష్, డీపీఆర్సీ సిబ్బంది, స్వామిత్వ కమాండ్ కంట్రోల్ రూమ్ టీమ్ మెంబర్స్ వెంకటేశ్వర్లు, సుశాంత్, శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

కార్యనిర్వాహక కమిటీలు ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ దినేష్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఒంగోలు అర్బన్: గ్రోత్‌సెంటర్‌లు, ఎస్టేట్‌లలో ఐలా కమిటీకి ఎన్నికలు నిర్వహించి కార్యనిర్వాహక కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రకాశం భవనంలో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. దీనిలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రోత్‌సెంటర్ ఎస్టేట్‌లో ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మించేందుకు రెండున్నర ఎకరాల భూమిని గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. వార్షిక పురోగతి నివేదికలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి యూనిట్‌ను 6 సంవత్సరాలు ఖచ్చితంగా నిర్వహించాలని, లేనిపక్షంలో ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ రికవరీ చేయాలన్నారు. మద్దిపాడు మండలం కాకర్ల గ్రామంలో ప్రభుత్వ భూమిలో ఇండస్ట్రియల్ ఏరియా నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పెండింగ్ క్లెయిమ్‌లు ప్రతి వారం లక్ష్యాల మేరకు పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్ర జీఎం శ్రీనివాసరావు, ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ సత్యనారాయణ, పరిశ్రమల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సభావేదికపై మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, వేదికపై మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్, విడదల రజని, ఎంపీలు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఆర్ కృష్ణయ్య, నందిగం సురేష్, ఎమ్మెల్యేలు హాఫీజ్‌ఖాన్, టీజేఆర్ సుధాకర్‌బాబు, ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్, లిడ్‌కాప్ చైర్మన్ కాకుమాని రాజశేఖర్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, కొండపి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్‌బాబు తదితరులు



ర్యాలీగా వస్తున్న అశేష జనవాహినిలో ఒక భాగం

- వైఎస్సార్ సీపీ శ్రేణులతో మురిసిన ఒంగోలు నగరం
- ఘన విజయం సాధించిన సామాజిక సాధికార బస్సు యాత్ర
- ఒంగోలులో కనీవినీ ఎరుగని రీతిలో భారీ ర్యాలీ
- రాష్ట్రంలో ఎక్కడా జరగని రీతిలో శకటాల ప్రదర్శన
- కుల వృత్తులను ప్రతిబింబిస్తూ ఆకట్టుకునే ప్రదర్శనలు
- కిక్కిరిసిన సభా ప్రాంగణం
- మంచి మనిషి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని అని కీర్తించిన వక్తలు
- భారీ స్థాయిలో సామాజిక సాధికార బస్సు యాత్రకు ఏర్పాట్లు చేశారంటూ బాలినేనికి, ఆయన తనయుడు ప్రణీత్ రెడ్డికి ప్రశంసలు

సామాజిక సేన ప్రభంజనం

ఒంగోలు సబర్బన్: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఒంగోలు నగరంలో ప్రభం'జనం' సృష్టించింది. గతంలో ఎన్నడూ జరగని విధంగా ఈ సామాజిక సాధికార బస్సు యాత్రకు జన నీరాజనాలు పలికారు. స్థానిక అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన ఈ సమాజిక సాధికార బస్సు యాత్ర సదస్సు జనంతో కిక్కిరిసింది. రాష్ట్రంలో ఎక్కడా జరగని రీతిలో ఒంగోలులో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రలో కుల వృత్తులను ప్రతిబింబిస్తూ సాగిన శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దాదాపు 20కి పైగా శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఉత్సాహంగా కదం తొక్కటంతో సదస్సుకు హాజరైన నేతల్లో రెట్టించిన ఆనందం నెలకొంది. సదస్సు సమయంలో వర్షం కొంత ఆటంకంగా మారినా జనాలు కదలకుండా ఉండిపోయారు. అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సమ న్యాయం చేసిన నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని కీర్తించారు. ప్రతి కులానికి ప్రయోజనం జరిగిందన్నారు. మహానేత ఏవిధంగా జనం గుండెల్లో ఉన్నారో అదే విధంగా సీఎం వైఎస్ జగన్ కూడా ప్రజల గుండెల్లో నిండుగా ఉన్నాడన్నారు. ఆయన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఇచ్చి ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ నాయకుల గుండెల్లో ఒక భయం మొదలైందని, సీఎం వైఎస్ జగన్ వచ్చే ఎన్నికల్లో ఏ పథకాలు ప్రవేశ పెడతాడోనన్న భయం వాళ్లను వెంటాడుతోందన్నారు.

వాసన్న అడ్డా ఒంగోలు:

వాసన్న అడ్డా ఒంగోలు అని బాలినేని శ్రీనివాస రెడ్డి అన్న నిరూపించుకున్నారని లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర ఘన విజయం సాధించటానికి ప్రధాన కారణం వాసన్నేనన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్ ఆశీస్సులతో తిరిగి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధిస్తారన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఆయన మంత్రి మండలిలో బాలినేని వాసన్న మంత్రిగా చూస్తామన్నారు. జిల్లాలో అత్యధిక సీట్లు వైఎస్సార్‌సీపీ సాధించి ప్రకాశం జిల్లాకు గుర్తింపును తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ వందన సమర్పణ చేశారు. సామాజిక సాధికార బస్సు యాత్రకు వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. తొలుత మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మహానేత విగ్రహంతో పాటు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, సామాజిక వేత్త జ్యోతిరావు పూలే, మైనారిటీ నేత అబ్దుల్ రజాక్ చిత్ర పటాలకు కూడా పూల మాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సామాజిక సాధికార బస్సు యాత్ర సదస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బాచేపల్లి శివ ప్రసాద రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర బాబు, రాష్ట్ర ఆర్య వైశ్య ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, కొండపి పార్టీ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్ బాబు, నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్‌పర్సన్ శింగరాజు మీనా వెంకట్రావు, నగర అధ్యక్షుడు కఠారి శంకర్, యువజన విభాగం అధ్యక్షుడు గంటా రామానాయుడు, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతి రావు, అద్దంకి ఇన్‌చార్జ్ బాచిన కృష్ణ చైతన్య, మాజీ ఎమ్మెల్యే బాచిన గరటయ్య, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, పార్టీ నాయకులు జలీల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



ప్రణీత్ పరిచయం

యువనేత బాలినేని ప్రణీత్ రెడ్డిని సామాజిక సాధికార బస్సు యాత్ర సదస్సులో ప్రజలకు పరిచయం చేయాలని పార్టీ శ్రేణుల అభీష్టం మేరకు తండ్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి సభకు పరిచయం చేశారు. ప్రణీత్ రెడ్డి వేదికమీదకు రావాలని సదస్సుకు వచ్చిన నేతలు కోరటంతో పైకి వచ్చిన ప్రణీత్ రెడ్డిని తండ్రి బాలినేని శ్రీనివాస రెడ్డి చేతులు పట్టుకొని పైకి ఎత్తి సభకు పరిచయం చేశారు. దీంతో సభా ప్రాంగణం మొత్తం మార్మోగింది. యువనేత ప్రణీత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ యువనేత ప్రణీత్ రెడ్డి సామాజిక సాధికార బస్సు యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు దగ్గరుండి బాగా చేశారని కితాబిచ్చారు. కష్టపడి ఎంతో విజయవంతంగా ర్యాలీతో పాటు సదస్సును దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారన్నారు.

బడుగు, బలహీన వర్గాలను అక్కున చేర్చుకున్నారు



ఎస్సీల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా.. అంటూ చంద్రబాబు దళితులను అవమానిస్తే... బీసీల తోకలు కత్తిరిస్తానంటూ.. చంద్రబాబు దౌర్జాన్యానికి దిగితే వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి సామాజికంగా, రాజకీయంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను అక్కున చేర్చుకున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకుండా చంద్రబాబు అవమానిస్తే, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఉప ముఖ్యమంత్రి పదవి, మండలి డెప్యూటీ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించారని చెప్పారు. ఇది బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పట్టాభిషేకమన్నారు. వర్షంలో కూడా చెక్కుచెదరని అభిమానంతో ఒంగోలులో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు చూపిన అభిమానం మరువలేదన్నారు. వైఎస్సార్ కుటుంబానికి విధేయుడిగా జగనన్న కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన బాలినేని వాసన్న.. శత్రువు వచ్చి సాయం అడిగినా చేసే మంచి మనిషి అని కొనియాడారు. ప్రకాశం ముద్దు బిడ్డ వాసన్న అని కీర్తించారు. ముక్కుసూటి మనిషి వాసన్న అని, ప్రకాశం జిల్లాలో గ్రానైట్‌కు ఎంతటి ప్రాధాన్యత ఉందో వాసన్నకు అంతటి ప్రాధాన్యత ఉందన్నారు. జగనన్నను, బాలినేని వాసన్నను వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా గెలిపించుకుందామని పేర్కొన్నారు.

అభిమాన వర్షంలో తడిసిపోయాం



ముస్లింలను ఓటు బ్యాంకుగా చూసిన చంద్రబాబు చూస్తే, వై.ఎస్.జగన్ మాత్రం ముస్లింలను అక్కున చేర్చుకుని నేనున్నానంటూ భరోసా కల్పించారని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. తండ్రి వైఎస్సార్ ముస్లింల కోసం ఒక అడుగు ముందుకేస్తే, తనయుడు వై.ఎస్.జగన్ రెండు అడుగులు ముందుకు వేశారన్నారు. మరోసారి వై.ఎస్.జగన్‌ను సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై ఉందన్నారు. చంద్రబాబు సమయంలో అన్నీ స్కాములు చేస్తే, జగనన్న సమయంలో అన్నీ స్కీములేనని చెప్పారు. వాసన్నకు పూర్తి మద్దతు ఇచ్చి వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

బీసీలు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రంలోనే ఇంత మేలు జరగలేదు



బీసీలు ముఖ్యమంత్రులుగా ఉన్న పక్క రాష్ట్రాల్లో సైతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం చేసిన దాఖలాలు లేవని ఆంధ్రాలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం వారిని అక్కున చేర్చుకుని అన్ని విధాలా పైకి తీసుకొస్తున్నారని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆంధ్రా మాదిరిగా ఆ పథకాలన్నీ మాకు లేవు కాబట్టే మా పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారిందని బాధపడుతున్నారన్నారు. తాను కర్నూలు, కడప పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడ దేవుడి గదిలో సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోలు పెట్టుకుని ఆరాధిస్తున్నారని, తమ జీవితాలు మార్చిన సీఎం వై.ఎస్.జగన్ వారు చెబుతుంటే ఎంతో భావోద్వేగానికి లోనయ్యానన్నారు.

జగనన్న ఆలోచనా విధానానికి నిలువెత్తు నిదర్శనం మేమే



వర్షంతోపాటు, దివంగత మహానేత వైఎస్సార్ ఆశీస్సులు కూడా మనందరిపై కురిపించారని మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. బాలినేని శ్రీనివాసరెడ్డి వంటి సీనియర్ నాయకులు రెండు అడుగులు వెనక్కు వేయడం వల్లే తనలాంటివారు మంత్రులుగా ఈవేదికపై నిలబడ్డామని, వారంతా వెనుక ఉండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజాప్రతినిధులమైన తమను వెన్నుతట్టి నడిపిస్తున్నారని చెప్పారు. బాలినేని వాసన్న వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి డబుల్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఒంగోలులో బస్సుయాత్ర అన్నప్పటి నుంచి వాతావరణం చల్లబడిందన్నారు.

పేదల పక్షపాతి వై.ఎస్.జగన్



సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో తీవ్ర అవమానాలకు గురికావడం, బెదిరింపులు, దౌర్జన్యాలకు గురికావడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పారు. చంద్రబాబు అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, బడుగు, బలహీన వర్గాల ప్రజల దృష్టికి తీసుకొచ్చి మరో సారి జగన్‌ను సీఎంను చేసుకోవాల్సిన ఆవశ్యకత తెలియజెప్పేందుకు సామాజిక సాధికార బస్సు యాత్రను మూడు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఒంగోలు అంటేనే వాసన్న గుర్తుకు వస్తాడు... ప్రతి ఒక్కరికీ అండగా ఉంటాడన్నారు. జగనన్న సైనికుడు వాసన్న అని కీర్తించారు. ఉన్నదంతా అందరికీ ఖర్చు పెట్టే నైజం వాసన్నదని కీర్తించారు.

కనీ, వినీ ఎరుగని రీతిలో సామాజిక సాధికారత సభ



తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా కనీ, వినీ ఎరుగని రీతిలో సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగిందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితోపాటు, యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి కృషితో ఒంగోలు నగరం జనంతో పోటెత్తిందన్నారు. 2019 ఎన్నికల సమయంలో వై.ఎస్.జగన్‌ను కలిసిన తాను 150 కిలో మీటర్ల స్పీడ్‌తో ఫ్యాను గాలి వీస్తోందని చెప్పానని, అప్పట్లో 151 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించిందన్నారు. ఇప్పుడు సీఎం వై.ఎస్.జగన్ చేస్తున్న అభివృద్ధి పథకాల ద్వారా ఇప్పుడు వై నాట్ 175 అని రాష్ట్రం మొత్తం నినదిస్తుందన్నారు. మరోసారి తనను బాలినేని శ్రీనివాసరెడ్డిని గెలిపిస్తే మీ అందరికీ సేవ చేసుకునే అవకాశం కల్పించిన వారవుతారన్నారు. వర్షంలో తడుస్తున్నా మా మాటలు వింటున్నారంటే వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై, మాపై అభిమానం ఎంతో ఉందన్నారు. మీ ఆదరాభిమానాన్ని చూస్తుంటే మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావడం ఖాయమనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



ర్యాలీగా వస్తున్న శకటాలు



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



వర్షంలోనూ వేదికపై మాట్లాడుతున్న అతిథులు



నాయకులపై పూలవర్షం కురిపిస్తున్న అభిమానులు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బాలినేని, విజయసాయిరెడ్డి, సురేష్, విడదల రజని, నాగార్జునరెడ్డి

జగన్‌ను భయపెట్టేవారు పుట్టలేదు



సామాన్యుడినైన తనను ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపిన ఘనత సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతోందని ఎంపీ నందిగం సురేష్ అన్నారు. లోకేష్, పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఆయన్ను భయపెట్టే వారు ఇంత వరకు పుట్టలేదన్నారు. సీఎం వై.ఎస్.జగన్ ప్రతి పేద, బడుగు, బలహీన వర్గాల ఇంటికి పెద్ద కొడుకులా మారి సంక్షేమ పథకాల ద్వారా వారి కష్టాలు తీర్చి ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అక్కున చేర్చుకున్నారని కొనియాడారు. తనను ఎంపీగా ప్రకటించిన తరువాత వెళ్లి బాలినేని వాసన్నను కలవాలని సీఎం వై.ఎస్.జగన్ చెప్పారంటే ఆయన అంటే ఎంత నమ్మకం ఉందో అర్థమవుతోందన్నారు.

పేదల గుండె చప్పుడు వై.ఎస్.జగన్



పేద, బడుగు, బలహీన వర్గాల గుండె చప్పుడు తెలిసిన సీఎం వై.ఎస్.జగన్ అని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. తన సుదీర్ఘ పాదయాత్రతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతోపాటు మధ్య తరగతి కుటుంబాలు పడుతున్న కష్టాలు, ఇబ్బందులను కళ్లారా చూసిన వై.ఎస్.జగన్ వారికి ఇచ్చిన హామీల్లో 95 శాతం నెరవేర్చి దేశానికే రోల్ మోడల్‌గా నిలిచారన్నారు.

అట్టడుగు వర్గాల్లో ఆత్మస్థైర్యం నింపారు

- మేధావుల ఆత్మీయ సమావేశంలో పలువురు వక్తలు
- రీజినల్ కో ఆర్డినేటర్ విజయసాయి రెడ్డి దృష్టికి సమస్యలు
- అక్కడికక్కడే సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి, వేదికపై అతిథులు



సమావేశానికి హాజరైన వివిధ వర్గాల ప్రతినిధులు

ఒంగోలు టౌన్: సమాజంలోని అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. అట్టడుగు వర్గాల్లో ఆయన ఆత్మస్థైర్యం నింపారని అన్నారు. సామాజిక సాధికార యాత్రలో భాగంగా ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండు సమీపంలోని నోవాసిస్‌లో బుధవారం మేధావులు, ముఖ్య అతిథులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. రీజినల్ కో ఆర్డినేటర్ ఎస్.విజయసాయి రెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యేలు కందురు నాగార్జున రెడ్డి, టీజేఆర్ సుధాకర్ బాబు, ఎమ్మెల్సీ పోతుల సునీత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి తదితరులు వేదికమీద ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా బాలినేని ప్రసంగిస్తూ.. ఒంగోలు నియోజకవర్గ సమగ్రాభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. ఒంగోలు ప్రజలకు ప్రతిరోజు మంచినీరు పంపిణీ చేసేందుకు రూ.350 కోట్లు సీఎం మంజూరు చేశారన్నారు. త్వరలోనే సీఎం జగన్ చేతుల మీదుగా మంచినీటి పథకాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రం మొత్తం జగనన్న కాలనీలు మంజూరై ఇళ్లు కట్టుకొని కొత్త ఇళ్లలో పాలు పొంగించుకున్నారని అయితే తెలుగుదేశం పార్టీ పుణ్యమా అని ఒంగోలులో ఇళ్ల స్థలాల పంపిణీ జరగకుండా ఆటంకాలు సృష్టించారని, వాటన్నింటినీ పరిష్కరించుకొని త్వరలోనే 25 వేల మందికి ఇళ్ల స్థలాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరెంతగా అడ్డుకున్నా ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. ఒంగోలు నగరాభివృద్ధి కోసం రూ.155 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, కాలువలు, రోడ్లు నిర్మించామని తెలిపారు. నియోజకవర్గంలో 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న అన్నీ వర్గాలకు చెందిన నాయకులు, సామాన్యులు, మేధావులు ప్రసంగించారు. వివిధ వర్గాలకు చెందిన ప్రజల సమస్యలను రీజినల్ కో ఆర్డినేటర్ ఎస్.విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. రైతు విభాగం నాయకుడు కస్తూరి శ్రీనివాసరెడ్డి, వైద్య విభాగం నుంచి ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జాలాది మణిబాబు, న్యాయవాదుల విభాగం నుంచి మాధవి జాజుల, ఉపాధ్యాయ విభాగం నుంచి కేవీ ప్రసాద్, గ్రానైట్ వ్యాపారుల అసోసియేషన్ నాయకులు మన్యం చలపతి, వ్యాపార వర్గాలకు చెందిన ఆరె శ్రీనివాసరావు, కార్మిక సంఘాల నాయకులు కట్టా నాగరాజు, విద్యార్థి నాయకులు జి.రవీంద్ర బాబు, మేధావి వర్గానికి చెందిన పి.ప్రకాశ్, డీఎస్సీ క్వాలిఫైడ్ 1998 టీచర్స్ అసోసియేషన్ నాయకులు మనోజ్ కుమార్ తదితరులు వివిధ సమస్యలను విజయసాయి రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే స్పందించిన విజయసాయి రెడ్డి అప్పటికప్పుడు వేదిక మీద నుంచే సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి వందన సమర్పణ చేశారు.


యాదవ కులవృత్తిదారులు


చేనేత కులవృత్తుల శకటంపై పద్మశాలీలు


వృత్తి పనిని ప్రదర్శిస్తున్న వడ్డెరలు


మాల, మాదిగ కులవృత్తుల ప్రదర్శన


నాయీబ్రాహ్మణులు..

సామాజిక శకటం.. సంక్షేమానికి మకుటం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల వృత్తులు ప్రతిబింబించేలా శకటాలు
- ప్రభుత్వ పథకాల లబ్ధి, కులవృత్తుల మేళవింపుగా రూపకల్పన
- ఎమ్మెల్యే బాలినేని ఆధ్వర్యంలో విజయవంతంగా సామాజిక సాధికార యాత్ర

ఒంగోలు అర్బన్:

గణతంత్ర, స్వాతంత్ర్య దిన వేడుకల్లో తమ శాఖల ప్రగతిని తెలియజేస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు శకటాలను ప్రదర్శించడం ఇప్పటి వరకు మనం చూశాం. అలాంటి సన్నివేశమే.. అంతకంటే మిన్నగా మరోమారు ఆవిష్కృతమైంది. బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార యాత్ర సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కుల వృత్తులు ప్రతిబింబించేలా శకటాలు రూపొందించారు. ఆయా వర్గాలకు సంక్షేమ పథకాల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరిస్తూ సాగిన సామాజిక శకటాల ప్రదర్శన యాత్రకే తలమానికంగా నిలిచింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలకు చెందిన వృత్తిదారులతో శకటాల ర్యాలీ నిర్వహించడం టాక్ ఆఫ్ ద టౌన్‌గా నిలిచింది. నగరంలోని కర్నూలు రోడ్డు ఫ్లయ్ ఓవర్ నుంచి అద్దంకి బస్టాండ్ వరకు శకటాలు ప్రదర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కులాలకు చెందిన గిరిజన, చర్మకార, పద్మశాలి, నాయీబ్రాహ్మణ, మేదర, సంచారజాతులు, బట్రాజు, జంగమదేవర, నూర్‌బాషా దూదేకుల, యాదవ, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, ఉప్పర, గౌడ, వడ్డెర, రజక, మత్స్యకార, చాత్తాడ శ్రీవైష్ణవ, బోయ, వాల్మీకి తదితర కుల వృత్తిదారులు ప్రదర్శన ఇవ్వగా వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు. శకట ప్రదర్శన అద్భుతంగా ఉందంటూ ప్రజలు కితాబిచ్చారు. ర్యాలీలో 20 శకటాలు ముందుకు సాగుతుండగా.. కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను అలరించారు.


ముస్లిం మైనారిటీలు..


మత్స్యకారులు


రజక వృత్తి ప్రదర్శన


గిరిజన కులవృత్తుల ప్రదర్శన


సగర, ఉప్పర వృత్తిదారుల శకటం


చాత్తాద శ్రీవైష్ణవ కులవృత్తుల శకటం


ముదిరాజ్, వాల్మీకి బోయ..


భట్రాజు కులవృత్తి ప్రదర్శన


విశ్వబ్రాహ్మణుల ప్రదర్శన


జంగమదేవరలు


కులవృత్తిని ప్రదర్శిస్తున్న సంచార జాతులవారు


పత్తిని ఒడుకుతున్న నూర్‌బాషా దూదేకుల..


మేదర వృత్తి ప్రదర్శన


కుండల తయారీని ప్రదర్శిస్తున్న శాలివాహనులు


గౌడ కులవృత్తుల శకటం

జగన్‌తోనే సామాజిక సాధికారత



విలేకర్ల సమావేశంలో మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు బాలినేని, కేపీ నాగార్జునరెడ్డి, టీజేఆర్, ఎమ్మెల్సీ సునీత, జూపూడి తదితరులు

ఒంగోలు సెంట్రల్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారని వైఎస్సార్ సీపీ నేతలు పేర్కొన్నారు. నగరంలో చేపట్టిన సామాజిక సాధికారిక యాత్ర సందర్భంగా బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. తొలుత మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి, 56 కార్పొరేషన్‌లు స్థాపించి ప్రముఖ స్థానం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే అన్నారు. బీసీల కోసం తన నియోజకవర్గంలో ఆరామ క్షేత్రాలకు స్థలం కేటాయించానని చెప్పారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.350 కోట్లు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేశారన్నారు. ఫిషింగ్ హార్బర్‌కు రూ.350 కోట్లు, పోతురాజు కాలువ ఆధునికీకరణకు రూ.80 కోట్లు ఇచ్చారన్నారు. అలాగే నగరంలో 25 వేల మందికి పట్టాలు ఇచ్చి ఇళ్లు కూడా నిర్మించుకునేలా చేయూత ఇస్తున్నారని చెప్పారు. గతంలో ఏ సీఎం చేయని విధంగా సామాజిక సాధికారతకు సీఎం జగన్ కృషి చేస్తున్నారని, ఆయనకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పేదల బాగు కోసం నవరత్నాలతో పాటు ఇంకా ఎక్కువ పథకాలు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సామాజిక విప్లవానికి తెరతీశారని అన్నారు. ఆర్థిక స్థితిగతులు మెరుగు పడ్డాయని చెప్పారు. గతంలో చంద్రబాబు నాయుడు తమను చాలా హీనంగా చూశారన్నారు. ఎస్సీలుగా ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అని, బీసీల తోకలు కత్తిరిస్తామని, బీసీలు జడ్జిలుగా పనికి రారని చెప్పిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సామాజిక సాధికారత విప్లవాన్ని చూశామన్నారు. అధికారంలో ఉండగా అణగారిన వర్గాలను హీనంగా చూసిన టీడీపీ నేతలు నేడు సాధికారత సాధిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. రాజకీయంగా సామాజిక సాధికారత సాధించే దిశలో ఎంతో సీనియర్ అయిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి తన పదవిని సైతం త్యాగం చేశారన్నారు. ఇతర రాష్ట్రాలు సైతం గ్రామ సచివాలయ వ్యవస్థను , ఇంగ్లీషు మీడియం అమలు చేస్తామని హామీలు ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు ఎస్సీల మధ్య చిచ్చు పెట్టి కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయని అన్నారు. సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్ ఎంపీ వి.విజయసాయి రెడ్డి, సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి, సంతనూతలపాడు, మార్కాపురం ఎమ్మెల్యేలు టీజేఆర్ సుధాకర్ బాబు, కేపీ నాగార్జున రెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్, ఒంగోలు నియోజకవర్గ పరిశీలకుడు మందపాటి శేషగిరి, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు, లిడ్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు తదితరులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ఖాసీంవలి



కలెక్టర్ దినేష్‌కుమార్‌తో ఖాసీంవలి, ఇతర సభ్యులు

ఒంగోలు అర్బన్: ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘ రాష్ట్ర నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎస్‌కే ఖాసీంవలి బుధవారం ప్రకాశం భవనంలో కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. త్వరలో జరగనున్న కుల గణనలో ముస్లిం మైనార్టీల గణనను పారదర్శకంగా చేపట్టాలని కోరారు. స్పందించిన కలెక్టర్.. కులగణనను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఖాసీంవలితో పాటు కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘ గౌరవాధ్యక్షుడు అల్లాబక్షు, జిల్లా అధ్యక్షుడు కరిముల్లా, ఎస్‌కే బాషా, రహంతుల్లా, దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు తదితరులు ఉన్నారు.

ప్రతిభ చాటిన మాంటిస్సోరి విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్, ఉపాధ్యాయులు

ఒంగోలు సెంట్రల్: జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో ఒంగోలు మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ చాటి బహుమతులు గెలుపొందారు. ప్రతిభ చాటిన విద్యార్థులను విద్యా సంస్థ చైర్మన్ ప్రకాశ్‌బాబు, ప్రిన్సిపాల్ నూరుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ నరేష్‌బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా సత్యసాయిబాబా జయంతి



సత్యసాయిబాబా పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

ఒంగోలు మెట్రో: భగవాన్ సత్యసాయిబాబా 98వ జయంతి, స్థానిక సత్యసాయి స్కూలు స్నాతక మహోత్సవం సందర్భంగా ఒంగోలు మంగమూరురోడ్డు జెడ్పీకాలనీలోని భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మందిరం ఆధ్వర్యంలో బాబావారి పల్లకి సేవను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్యసాయిబాబా 98వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని మూగ, చెవిటి స్కూల్స్ పిల్లలు వందమందికి బాబా ప్రసాదాన్ని పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టి.రామిరెడ్డి పి.చంద్రశేఖర్‌రెడ్డి, స్కూల్ పిల్లలు, టీచర్లు, సత్యసాయి యూత్ పాల్గొన్నారు.

విశ్వం అంతా శివమయం



శివలీలామృతం ప్రవచనం చేస్తున్న శ్రీనివాసులు

ఒంగోలు మెట్రో: విశ్వం అంతా శివమయమని ఆధ్యాత్మిక ప్రవచనకర్త, ప్రకాశం జిల్లా రచయితల సంఘు అధ్యక్షుడు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు, హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో కార్తీకమాసం మనగుడి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గుండాయపాలెంలోని ఆగస్త్యేశ్వరస్వామి దేవస్థానంలో 'శివ లీలామృతం' అనే అంశంపై ఆయన ప్రవచనం నిర్వహించారు. పొన్నూరును దేవాలయ కమిటీ సభ్యులు స్వామివారి శేషవస్త్రంతో సన్మానించారు. ప్రవచనం అనంతరం స్థానిక భక్త బృందంచే భజన కార్యక్రమం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గురువారం నీలకంఠేశ్వర శతక విశిష్టతపై చిలకపాటి రంగారావుచే ప్రవచనం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

అనాథాశ్రమం ప్రారంభం



అనాథ, వితంతు ఆశ్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ జవహర్

చీమకుర్తి: చీమకుర్తి రామ్‌నగర్‌లో అరుణోదయ ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అనాథ, వితంతు ఆశ్రమాన్ని లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ బీ జవహర్, గెలాక్సీ గ్రానైట్ యజమాని చలువాది బదరీనారాయణ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, అనాథలు, వితంతువులపై సరైన ఆదరణ ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. అరుణోదయ ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు కృష్ణకుమారి, ప్రధాన కార్యదర్శి నరసింహాచార్యులతో పాటు చలువాది రమేష్, పరాంకుశం శ్రీనివాసమూర్తి, స్థానికులు పాల్గొన్నారు.



బహిరంగ సభకు భారీగా హాజరైన పార్టీ శ్రేణులు



ర్యాలీలో అభివాదం చేస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట, విజయసాయిరెడ్డి, ప్రణీత్‌రెడ్డి

కిక్కిరిసిన ఒంగోలు

- సామాజిక సాధికార బస్సు యాత్రకు భారీగా తరలివచ్చిన ప్రజలు
- కదంతొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఒంగోలు రూరల్: వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఒంగోలు కిక్కిరిసింది. పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర ర్యాలీ, భారీ బహిరంగ సభకు నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లోని గ్రామాలతో పాటు సంతనూతలపాడు, తదితర నియోజకవర్గాల్లోని మండలాల నుంచి కూడా వైఎస్సార్ సీపీ నాయకులు నగరానికి చేరుకుని కదంతొక్కారు. ర్యాలీ, బహిరంగ సభల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సామాజిక సాధికారత సాధ్యమైందని నినదించారు. ఒంగోలు రూరల్ మండలంలోని గ్రామాల నుంచి ఆ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండలంలోని యరజర్ల, ముక్తినూతలపాడు, కరవది, ఉలిచి, దేవరంపాడు, గుండాయపాలెం, సర్వేరెడ్డిపాలెం, చింతాయగారిపాలెం, త్రోవగుంట, చేజర్ల గ్రామాల నుంచి ఆయా గ్రామ నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.

కొత్తపట్నం మండలం నుంచి 60 బస్సుల్లో తరలిన అభిమానులు...

కొత్తపట్నం: మండలంలోని 15 పంచాయతీల నుంచి 3 వేల మంది వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒంగోలు తరలివెళ్లారు. మండలం నుంచి తొలుత 50 బస్సులు ఏర్పాటు చేయగా, 2,500 మంది తరలివెళ్లారు. మరికొంత మంది మిగిలిపోవడంతో మరో 10 బస్సులు ఏర్పాటు చేసి పంపించారు. మండలంలోని 15 పంచాయతీల్లో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, మహిళలు, పురుషులు కలుపుకుని మొత్తం 3 వేల మందికిపైగా ఒంగోలు తరలివెళ్లారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంక్షేమ పథకాలు ఇలాగే అందాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని నినాదాలు చేశారు.



కరవది నుంచి బయలుదేరుతున్న బస్సు



కొత్తపట్నం ఎస్టీకాలనీ నుంచి తరలివెళ్తున్న మహిళలు



ఉలిచి నుంచి తరలుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



దేవరంపాడు నుంచి బయలుదేరుతున్న బస్సు



పాదర్తి గ్రామం నుంచి తరలివెళ్తున్న ఎస్సీలు

డ్వాక్రా గ్రూపుల పనితీరు ప్రశంసనీయం

- పరిశీలించిన గుజరాత్ బృందం
- తమ జిల్లాలో ఇవే ప్రమాణాలు పాటించేందుకు అధ్యయనం చేస్తున్నామని వెల్లడి



మద్దిపాడులోని మహిళా మార్టును సందర్శిస్తున్న గుజరాత్ బృంద సభ్యులతో డీఆర్‌డీఏ పీడీ రవికుమార్, సిబ్బంది

మద్దిపాడు: మండలంలోని డ్వాక్రా గ్రూపుల పనితీరును పరిశీలించడానికి గుజరాత్ రాష్ట్రం నౌరీ జిల్లా నుంచి ఆ జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసర్ పుష్పలత, మరో నలుగురు సభ్యులతో కూడిన బృందం బుధవారం మద్దిపాడు చేరుకుంది. మండలంలోని ఇనమనమెళ్లూరు, అనుబంధ కాలనీ అయిన ఎంపీసీ నగర్‌ను వారు సందర్శించారు. ముందుగా మద్దిపాడులో డాక్టర్ వైఎస్సార్ క్రాంతి పథం, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలను భాగస్వాములుగా చేర్చి ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ చేయూత మహిళా మార్టును పరిశీలించారు. మార్టు ఏర్పాటు చేసేందుకు లోన్లు ఏమైనా తీసుకున్నారా అని బృంద సభ్యులు ప్రశ్నించగా.. ఎటువంటి లోన్లు తీసుకోకుండా డ్వాకా మహిళలను భాగస్వాములుగా చేర్చామని డీఆర్‌డీఏ పీడీ తేళ్ల రవికుమార్ తెలిపారు. ప్రతి మహిళ రూ.200 ఇచ్చారని, ఆ విధంగా వచ్చిన డబ్బును పెట్టుబడిగా పెట్టి మండల కేంద్రంలో మహిళా మార్టు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సరాసరి రూ.30 వేల విలువైన వస్తువుల అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. సేల్స్ పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, రోజుకు రూ.లక్ష సరాసరి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, బహిరంగ మార్కెట్ కంటే పది శాతం తక్కువ ధరకు సరుకులు పంపిణీ చేస్తున్నామని వివరించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను కూడా ఇక్కడ విక్రయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో డ్వాక్రా మహిళ ఏర్పాటు చేసిన మిషన్ ఎంబ్రాయిడరీ వర్క్‌ను పరిశీలించారు. ఇనమనమెళ్లూరులో తేనె పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్న డ్వాక్రా మహిళను ఉత్పత్తి ఏ విధంగా చేస్తారు, ఏ విధంగా విక్రయిస్తారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇనమనమెళ్లూరు ఎంపీసీ నగర్‌లో డ్వాక్రా మహిళలు, వీఓఏలతో సమావేశమై వారు డ్వాక్రా సంఘాల ద్వారా లబ్ధిపొందుతున్న తీరు, ఆన్‌లైన్‌లో బుక్ కీపింగ్ చేస్తున్న విధానాలను పరిశీలించి బాగుందంటూ ప్రశంసించారు. అనంతరం గ్రూపు సభ్యులతో కలిసి భోజనం చేశారు. డ్వాక్రా గ్రూపుల సభ్యులంతా గుజరాత్ నుంచి వచ్చిన బృంద సభ్యులను సన్మానించారు. అనంతరం ఇనమనమెళ్లూరు సచివాలయాన్ని, ఆర్‌బీకేను బృంద సభ్యులు పరిశీలించి వివరాలడిగి తెలుసుకున్నారు. ఇనమనమెళ్లూరు ఎంపీసీ నగర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఇస్తున్న పోషకాహారాన్ని పరిశీలించి బాగా పనిచేస్తున్నారంటూ కితాబునిచ్చారు. డ్వాక్రా సంఘాల పనితీరు అద్భుతంగా ఉందని, ఇటువంటి విధానాలను తమ జిల్లాలో అమలు చేయడానికి వచ్చామని నౌరీ జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసర్ పుష్పలత ఐఏఎస్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈఆర్‌పీ నుంచి బ్యాంక్ లింకేజీ యూనిట్ డీజీఎం కే కేశవకుమార్, బ్యాంక్ లింకేజీ డీపీఎం బి.సుబ్బారావు, డీపీఎం ఐబీ కృష్ణారావు, ఏరియా కో ఆర్డినేటర్ ఎం.విజయమ్మ, ఏపీఎం బి.నరేంద్ర కుమార్, సీసీలు, ఇనమనమెళ్లూరు గ్రామ సర్పంచ్ ఏకుల ఏడుకొండలు, వీఓఏలు, డ్వాక్రా గ్రూపుల మహిళలు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



మద్దులూరులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దుంపా చెంచిరెడ్డి, నాయకులు

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరంతరం అందాలంటే మళ్లీ ఆయననే సీఎంగా గెలిపించుకుందామని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి అన్నారు. బుధవారం మద్దులూరులో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో చెంచిరెడ్డితో పాటు ఎంపీపీ బీ విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెంచిరెడ్డి మాట్లాడుతూ మద్దులూరు గ్రామంలో గత నాలుగున్నరేళ్లలో రూ.25 కోట్ల విలువ కలిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వివరించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డుతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మైనం శైలజ, మైనం అమర్‌నాథ్, దుంపా యలమందారెడ్డి, ఎంపీటీసీ కే సుబ్బారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పల్లామల్లిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందిస్తున్న ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, నాయకులు

చీమకుర్తి మండలం పల్లామల్లిలో...

చీమకుర్తి మండలం పల్లామల్లిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్లను ఇంటింటికి తిరిగి పథకాల అమలు గురించి వివరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముప్పవరపు తిరుపతమ్మ, ఎంపీటీసీ గండి నాగమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

20 రోజుల్లో ఇంటింటి సర్వే పూర్తి చేయాలి



సమావేశం నిర్వహిస్తున్న జేసీ శ్రీనివాసులు

- జేసీ శ్రీనివాసులు

ఒంగోలు అర్బన్: ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద ఎంపికైన గ్రామాల్లో 20 రోజుల్లో ఇంటింటి సర్వే పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్పందన భవనంలో ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజనపై సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల జనాభా 40 శాతం కంటే ఎక్కువ ఉన్న గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గౌరవ ప్రదమైన జీవనానికి అవసరమైన సేవలు కల్పిస్తారని తెలిపారు. ఎంపీడీఓలు ఎంపికైన గ్రామాలను సందర్శించి గ్రామ సభలు నిర్వహించి ముఖ్య ప్రణాళికలు పునరుద్ధరించాలన్నారు. వాటికి సంబంధించిన ఫొటోలను ప్రత్యేక మొబైల్ యాప్‌లో తీసి గ్రూప్‌లో పోస్టు చేయాలన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జెడ్పీ సీఈఓ జాలిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖోలో జిల్లా జట్లకు మూడో స్థానం



బాలుర జట్టు



సత్తాచాటిన బాలికల జట్టు

ఒంగోలు సెంట్రల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిత్తూరులో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించిన అండర్-14 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో జిల్లా బాలబాలికల జట్లు మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన టి.మనోజ్, గురవమ్మలను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. క్రీడాకారులను, కోచ్‌లు శ్రీనివాసరెడ్డి, సావిత్రమ్మలను ఎస్‌జీఎఫ్ అధ్యక్షుడు వీఎస్ సుబ్బారావు, సెక్రటరీ వనజ అభినందించారు.

జిల్లాలో పలు చోట్ల వర్షం



తాళ్లూరు-వెల్లంపల్లి రోడ్డులో కమ్ముకున్న మబ్బులు

ఒంగోలు సెంట్రల్: బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం వర్షాలు కురిశాయి. ఆకాశం పూర్తిగా మేఘావృతమై వాతావరణం చల్లబడింది. 38 మండలాలకుగాను 30 మండలాల్లో వర్షాలు కురిసినట్లు వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో సరాసరిన 11 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. అత్యధికంగా కొత్తపట్నం మండలంలో 68.2 మిల్లీమీటర్లు, జరుగుమల్లి 58.6, పీసీ పల్లి 49.4, పొన్నలూరు 43.2, ఎస్.కొండ 39.6, కనిగిరి 18.0, హెచ్‌ఎం.పాడు 17, దొనకొండ 15, సీఎస్ పురం 12.4, వెలిగండ్ల 10.2, రాచర్ల 8, ముండ్లమూరు, మద్దిపూడిలో 7.6 మిల్లీమీటర్ల చొప్పున, పొదిలి 6.4, టంగుటూరు, పెద్దారవీడు, బేస్తవారిపేటలో 5.4 మిల్లీమీటర్ల చొప్పున, పామూరు 5, తాళ్లూరు 4.2, కేకే మిట్ల, దర్శి 4, మార్కాపురం 3.8, తర్లుపాడు 3.6, కంభం 3.2, ఒంగోలు, ఎస్ఎన్ పాడులో 2.8 మిల్లీమీటర్ల చొప్పున, గిద్దలూరు 2.4, కొండపి, కురిచేడు, దోర్నాలలో 2 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైనట్లు వివరించారు.

యాత్రలతో మెరుగైన ఫలితాలు సాధించాలి



విజ్ఞాన యాత్రను ప్రారంభిస్తున్న జిల్లా ఉద్యానవన శాఖాధికారి

ఒంగోలు సెంట్రల్: ఉద్యానవన రైతులు విజ్ఞాన యాత్రలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని పంటల సాగులో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా ఉద్యానవన శాఖాధికారి వై.గోపీచంద్ పిలుపునిచ్చారు. జిల్లాలోని కొత్తపట్నం, టంగుటూరు, నాగులుప్పలపాడు, చీమకుర్తి, పొదిలి, కొండపి మండలాల ఔత్సాహిక రైతులు బాపట్ల జిల్లాలోని అద్దంకి, మార్టూరు మండలాల్లో ఉద్యానవన పంటల సాగులో పాటిస్తున్న నూతన సాంకేతికత విధానాలను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన యాత్రను స్థానిక జిల్లా కార్యాలయం వద్ద బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ బొబ్బేపల్లి గ్రామంలో షేడ్‌నెట్, పాలీహౌస్‌లో క్యారెట్, ముల్లంగి, క్యాప్సికం, కొత్తిమీర, పూల సాగు, నీటి కుంటలు, ప్యాక్ హౌస్‌లు, కలెక్షన్ సెంటర్, కోల్డ్ రూమ్, శాశ్వత కూరగాయల పందిళ్లు, సుగంధ పంటల సాగు, డిస్టిలేషన్ ప్రక్రియ ద్వారా సుగంధ తైలము తీసే విధానాన్ని రైతులు పరిశీలిస్తారని తెలిపారు. అద్దంకి మండలం చిన్నకొత్తపల్లిలో పాలీహౌస్‌లో చామంతి, గులాబీ పూల సాగులో పాటిస్తున్న మెళకువలను ఉద్యానవన శాఖాధికారులు ఎం.శ్రీలక్ష్మి, డి.ప్రత్యూష రైతులకు వివరించారు.